29 వ తేదీన మధుమేహం- గుండెజబ్బుల ఉచిత వైద్య సలహా శిబిరం

గుంటూరు, నవంబరు 27, అక్షర భూమి : సర్వీస్ హెల్త్‌ఆర్గనైజే షన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో "మధుమేహ నిరోధక మాసం" సందర్భంగా ప్రతి ఆదివారం వైద్య నిపుణులతో నిర్వహి స్తున్న ఉచిత వైద్య శిబిరాలు ,శాస్త్రీయ అవగాహన సభలలో భాగంగా ఆదివారం నవంబర్ 29వ తేదీ ఆదివారం 2/1 బ్రాడీపేటలో గల ఎన్. హెచ్. ఓ .సమావేశ మందిరంలో మధు మేహం- గుండెజబ్బుల ఉచిత వైద్య సలహా శిబిరం, శాస్త్రీయ అవగాహన సభ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్ ,వి.వి. నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11గంటల వరకు నిర్వహించే ఈ వైద్య శిబిరంలో గుండె జబ్బుల వైద్య నిపు ణులు డాక్టర్ షేక్ మౌలాలి పాల్గొంటా రన్నారు. మధుమేహం బాధితులు, గుండె సంబంధ సమస్యలతో బాధపడేవారు ఈ వైద్యశిబిరాన్ని వినియోగించుకో వాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి.



గుంటూరు, నవంబరు 27, అక్షర భూమి. రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ శుక్రవారం పూర్తి చేశారు. ఈ ప్రక్రియ ద్వారా ఎన్నికల విధుల నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లకు విధులను కేటాయించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాండమైజేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు వీరబ్రహ్మయ్య ఆధ్వర్యంలో పూర్తి చేశారు. రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ, వివరించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపా తంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ జిల్లా అధికారి మోహన రాగిని పాల్గొన్నారు.

నూతన కూటమి సర్పంచులకు చీఫ్ విప్ జీవీ సన్మానం

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి గ్రామాలను అభివృద్ధి చేయాలని పిలుపు





వినుకొండ, నవంబరు 27, అక్షర భూమి : స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన సర్పంచు లను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఘనంగా సన్మానిం చారు. వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ వారి కార్యాల యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సర్పంచులను సన్మానించి కేక్ కట్ చేసి సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గంలోని మొత్తం 119 పంచాయతీలకు గాను 98 స్థానాలను కూటమి కైవసం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు .కూటమి ప్రభుత్వంపై పూర్తి నమ్మకంతో ప్రజలు ఈ తీర్పునిచ్చా రని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని ఆయన సర్పంచులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపా యాల కల్పనతో పాటు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షే మ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేయర్ లక్ష్మీ అపర్ణను అభినందించిన మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి



గుంటూరు, నవంబర్ 27. అక్షర భూమి మాదిగ కార్పొ రేషన్ చైర్మన్, తాడికొండ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి శుక్రవారం గుంటూరు నగర మేయర్ కోవెల మూడి లక్ష్మీ అపర్ణను లక్ష్మీపురంలోని అమె కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఇటీవల మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా లక్ష్మీ అపర్ణకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్‌గా మంచి పరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఉండవల్లి శ్రీదేవి అకాంక్షించారు. అనంతరం ఇరువురు ప్రస్తుత రాజకీయ పరిణామాలు, స్థానిక పరిస్థితులపై పరస్పరం చర్చించుకున్నారు.

తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం నిర్వహణ హర్షణీయం మున్సిపల్ చైర్మన్ సుష్మా కేశవరెడ్డి

ఎస్వీఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శిబిరం నిర్వహణ
ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్
ప్రిన్సిపల్ వెంకట్రామయ్య పై అభినందనల వెల్లువ



మాచర్ల, నవంబర్27(అక్షరభూమి): మాచర్ల పట్టణంలోని ఎస్వీఆర్ డిగ్రీ కళాశాలలో తలసేమియా చిన్నారుల కోసం శుక్రవారం రక్తదాన శిబిరం కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ యనమదల వెంకట్రామయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ యెనుముల సుష్మా కేశవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరంను ఎస్వీఆర్, కృష్ణవేణి కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షణీయం అన్నారు.ఈ క్రమంలో పట్టణానికి చెందిన పలువురు ప్రజలు, కళాశాల విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం, చిన్నారులకు అండగా నిలవడం ఎంతో అభినందనీయం అన్నారు. కళాశాలల కరస్పాండెంట్ వెంకట్రా మయ్యకు మున్సిపల్ చైర్మన్ తో పాటు పట్టణ ప్రజలు పలువురు అభినందనలు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన కళాశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మున్సిపల్ చైర్మన్ అందించారు.తధానంతరం మున్సిపల్ చైర్మన్ సుష్మ కేశవరెడ్డిని కరస్పాండెంట్ వెంకటరామయ్య, డైరెక్టర్ గుమ్మడి సుబ్బారావు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్ గ్రంథాలయానికి 159 పుస్తకాలు విరాళంగా ఇచ్చిన రైతు మల్లికార్జునరావు

బాపట్ల(అక్షర భూమి)27.11.26 కలెక్టర్ వినోద్ కుమార్ వి. పిలుపుమేరకు బాపట్ల పట్టణం పటేల్‌నగర్ మొదటి లైన్‌కు చెందిన రైతు బండ్లమూడి మల్లికార్జునరావు (84) కలెక్టరేట్ గ్రంథాలయానికి పుస్తకాలు విరాళంగా అందించారు.ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబా బు ఆధ్వర్యంలో 35 ఏళ్లుగా సేకరించిన ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం, పురాణాలు, ఇతిహాసాలు, నాటకాలు, చరిత్ర తదితర అంశాలకు చెందిన 159 పుస్తకాలను ఆయన అందజేశారు.తన వ్యక్తిగత సేకరణను ప్రజల జ్ఞానాభివృద్ధికి ఉపయోగపడేలా గ్రంథాలయానికి అందించిన మల్లికార్జునరావు సేవ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టరేట్ గ్రంథాలయ అభివృద్ధికి ప్రజలు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు పుస్తకాలు అందించి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన యాగంటి..!

కాకర్ల సాయికృష్ణ, భార్గవి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన యాగంటి దంపతులు



పల్నాడు బ్యూరో, నవంబర్27(అక్షరభూమి): నూతన వధూవరులు కాకర్ల సాయి కృష్ణ, భార్గవిల వివాహ మహోత్సవానికి మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు దంపతులు శుక్రవారం హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా యాగంటి దంపతులు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. అనంతరం యాగంటి దంపతులకు కాకర్ల శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి శాలువాలతో వారిని ఘనంగా సత్కరించారు. యాగంటి వెంట టీడీపీ నాయకులు దుర్గాగుల ప్రసాద్, బొట్టు కోటేశ్వరరావు, తిక్క కొండలు పలువురున్నారు.

మాచర్ల మున్సిపల్ చైర్మన్‌కు శుభాకాంక్షలు: హౌసింగ్ అధికారులు

సన్మానించిన హౌసింగ్ డిఈ, ఏఈ



మాచర్ల, నవంబర్ 27 (అక్షరభూమి): మాచర్ల మున్సిపల్ చైర్మన్ యెనుముల సుష్మా కేశవరెడ్డిలను హౌసింగ్ అధికారులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హౌసింగ్ డిఈ బాలాజీ నాయక్, ఏఈ సాతులూరి మరియదాను, సిబ్బంది వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన మున్సిపల్ చైర్మన్ నేతృత్వంలో పట్టణం అభివృద్ధి పథంలో సాగాలని వారు ఆకాంక్షించారు. హౌసింగ్ అధికారులకు, సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాచర్ల పట్టణాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి: మున్సిపల్ చైర్మన్ యెనుముల సుస్మాకేశవరెడ్డి

మున్సిపల్ అధికారులతో చైర్మన్ ప్రత్యేక సమీక్ష
సమీక్షలో పాల్గొన్న కమిషనర్, మెప్మా, సచివాలయ, డ్వాక్రా అధికారులు, సిబ్బంది





మాచర్ల, నవంబర్27(అక్షరభూమి): మాచర్ల పట్టణాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని మున్సిపల్ చైర్మన్ యెనుముల సుష్మా కేశవరెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ సుష్మ కేశవరెడ్డి మెప్మా, సచివాలయ, డ్వాక్రా సంఘాల ఆర్పీలు, ఏఎన్ఎంలతో పలు అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, ప్రభుత్వ సేవలు, మహిళ సంక్షేమం, ఆరోగ్యం పలు అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పట్టణంలోని అన్ని వార్డులలో వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వం అలాగే తమ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి లక్ష్యమన్నారు.అనంతరం చైర్మన్ సుష్మ కేశవరెడ్డిలను ఆయా శాఖల అధికారులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మెప్మా సీఎంయం నాగేశ్వరి, సీఓలు అంజలి, సాంబయ్య, శ్రీనివాసరావు, ఆర్పీలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను అమలు చేసేందుకు కీలక అడుగు: ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

- ఏపీఎస్డీపీఎస్ కు ఏపీఆర్జీడీసీ మధ్య అవగాహన ఒప్పందం



పల్నాడు బ్యూరో, నవంబర్27(అక్షరభూమి): స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను అమలు చేసేందుకు కీలక అడుగు పడిందని నాగార్జునసాగర్ ఏపీఆర్జీడీసీ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు శు క్రవారం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో సాంకేతిక, పరిశోధన సహకారం అందించేందుకు ఏపీ అభివృద్ధి ప్రణాళికా సొసైటీ (ఏపీఎస్డీపీఎస్)కు సాగర్ ఏపీఆర్జేడీసీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందన్నారు. నియోజకవర్గ స్థాయి ప్రణాళిక, పర్యవేక్షణ కోసం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వర్ణ నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కు స్థానిక కళాశాల నాలెడ్జ్ పార్ట్నర్ గా వ్యవహరించనుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఓ గఙ్ఞు నాయక్, నియోజకవర్గ విజన్ యూనిట్ నాలెడ్జి పార్ట్నర్ డా.వెంకట్రామిరెడ్డి, యంగ్ ప్రొఫెషనల్ సాంబశివరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Billa Raju, D.No : 6-12-51/A, Arundelpet, 12/1, Guntur - 522002, Printed at Sowmya Graphics, D.no : 26-36-72, Ankamma Nagar, Guntur